# పేకాట రాయుళ్ళు అరెస్ట్

## నాలుగు ద్విచక్రవాహనాలు స్వాధీనం

**దమ్మపేట ,మహా:** మండల పరిదిలోని గుర్వాయిగూడెం గ్రామ శివారులో పేకాట స్థావరాలపై స్థానిక పోలీసులు శుక్రవారం దాడి చేశారు. నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసినట్లు యసై సాయికిషోర్ రెడ్డి తెలిపారు. కాగా మరో నలుగురు పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. పట్టుబడిన వారి నుండి నగదు 11310 రూపాయలు ,నాలుగు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. నిందితులపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


## యూరియా పంపిణీ కేంద్రాన్ని సందర్శించిన కమిషనర్



**ఖమ్మం, మహా:** కొణిజర్ల లోని యూరియా పంపిణీ కేంద్రాలను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. సజావుగా పంపిణీ జరిగేలా చూసేందుకు ప్రాథమిక వ్యవసాయ క్రెడిట్ సొసైటీ సిబ్బంది, వ్యవసాయ అధికారి, ఎస్ హెచ్ వో,రైతులతో నేరుగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా అవసరమైన యూరియా అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకున్నారని, ఆందోళన చెందవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. లబ్ధిదారునికి పట్టాపాస్‌బుక్ మరియు ఆధార్ ఆధారంగా కూపన్లు జారీ చేయబడుతున్నాయని, కూపన్లు ఉన్నవారికి మాత్రమే సొసైటీలలో యూరియా జారీ చేయబడుతున్నాయని తెలిపారు. రైతులు పుకార్లను నమ్మకూడదని తగినంత యూరియా అందుబాటులో ఉందని నిబంధనల ప్రకారం పంపిణీ చేయబడుతుందని తెలిపారు.

# సుందర్‌కు నివాళులర్పించిన సర్పంచ్ కిరణ్ నాయక్

**కారేపల్లి, మహా:** మండల పరిధిలోని భాగ్యనగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగలరావు అనుచరులు, భాగ్యనగర్ తండా వాసి గుగులోత్ సుందర్ నాయక్ ( 96) శుక్రవారం మ ృతి చెందారు. మ ృతి చెందిన వార్త తెలియగానే గంగారం తండా సర్పంచ్ కిరణ్ నాయక్ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమా లతో నివాళ్లు అర్పించారు, కాంగ్రెస్ పార్టీ నిర్మాణంలో కీలకమైన నాయకుడు సుందర్ నాయక్ అని కిరణ్ నాయక్ అన్నారు కాంగ్రెస్ పార్టీలో కీలక నేతగా ఉండి, కాంగ్రెస్ పార్టీ బలోపేతాన్ని ఆయన ఎనలేని సేవలు చేశారని అన్నారు సుందర్ నాయక్ మరణం పార్టీకి తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ సభ్యులు బానోత్ రాంచందర్, సీనియర్ నాయకులు బానోత్ రాందాస్,



వాంకుడోత్ హతీయ, లావుడ్యా ఈర్య, గాంధీ, రాంబాబు, దిలీప్, అశోక్, నగేష్, సుమ, లీలా, సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వసతులు ఏర్పాటు చేయాలి

**ఖమ్మం,మహా:** ప్రజా సేవలలో నాణ్యత పెంచే దిశగా ప్రభుత్వ కార్యాలయ మరమ్మత్తులు, మౌళిక వసతుల అభివ ృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ఖమ్మం జిల్లా కేంద్రంలో ఉన్న వివిధ శాఖల ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శు క్రవారం సందర్శించారు. బస్ డిపో రోడ్‌లోని డిఆర్డీఎ భవనం, ఆర్ & బీ ఇంజనీరింగ్ కార్యాలయం, బాల రక్షా భవనం, గిరిజన భవనం, ఆర్&బీ గెస్ట్ హౌజ్‌తో పాటు పలు ప్రభుత్వ శాఖల కార్యాలయాలను అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తో కలిసి కలెక్టర్ ప్రస్తుత పరిస్థితులను సమగ్రంగా పరిశీలించారు.కార్యాలయాల్లో ఉద్యోగులు, సిబ్బందితో కలెక్టర్ నేరుగా మాట్లాడి మౌళిక వసతులు, పని వాతావరణం, సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యాలయ భవనాల స్థితిగతులు, మరమ్మత్తుల అవసరం, విద్యుత్, నీటి సౌకర్యాలు, పారిశు ధ్యం, ఫర్నిచర్ వంటి అంశాలపై కలెక్టర్ ప్రత్యేకంగా ద ృష్టి సారించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించే ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బందికి కార్యాలయంలో మౌళిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ కార్యాలయ భవనాల మరమ్మత్తులు, అవసరమైన మౌళిక వసతుల కల్పనపై శాఖల వారీగా సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసి తక్షణమే సమర్పించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గిరిజన భవనం, ఆర్ అండ్ బీ గెస్ట్ హౌజ్‌ల ప్రస్తుత పరిస్థితులను కూడా క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్, అవసరమైన అభివ ృద్ధి పనులు చేపట్టి భవనాలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. ప్రజలకు



మెరుగైన సేవలు అందించాలంటే ఉద్యోగులకు అనుకూలమైన కార్యాలయ వాతావరణం ఎంతో అవసరమని కలెక్టర్ అన్నారు. అనంతరం జిల్లాలో పర్యాటక ప్రాంతాలకు వచ్చే పర్యాటకుల సౌకర్యార్థం మెరుగైన విడిది, భోజనం, వసతి కోసం నూతనంగా నిర్మించనున్న హరిత హొటల్ కు అనువైన ప్రదేశం, కావాలసిన స్థలం సేకరణకు ఖమ్మం కేంద్రంలో ఎన్ఎస్పీ క్యాంప్ తో పాటు పలు ప్రాంతాల ప్రభుత్వ భూములను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిశీలించారు. భవిష్యత్తు అవసరాలను ద ృష్టి పెట్టుకొని ప్రజలకు అనుగుణంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను సేకరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, సర్వేయర్లు నాగేశ్వరరావు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతుకు యూరియా అందేలా చర్యలు



**ఖమ్మం, మహా:** సాగు చేస్తున్న ప్రతి రైతుకు యూరియా అందేలా ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకున్నదని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కొణిజెర్ల మండలం కొణిజెర్ల, గోపవరం సహకార పరపతి సంఘం కార్యాలయం నందు ఏర్పాటు చేసిన యూరియా కేంద్రంలో కొనుగోలు ప్రక్రియను ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి పరిశీలించారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో యూరియా కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తూ యూరియా గురించి రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రైతులకు భరోసా అందిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం మొత్తం 13 వేల 180 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని కలెక్టర్ తెలిపారు. మార్క్ ఫెడ్ వద్ద 8,822 మెట్రిక్ టన్నులు, ప్యాక్స్ వద్ద 917 మెట్రిక్ టన్నులు, ప్రైవేట్ డీలర్స్ వద్ద 944 మెట్రిక్ టన్నులు, గతంలో మన దగ్గర ఉన్న స్టాక్ 2,495 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. మొక్కజొన్న పండించే ప్రాంతాలలో యూరియా వాడకం అధికంగా ఉంటుంది గనుక అవి అధికంగా సాగు చేసే కొణిజెర్ల, చింతకాని, బోనకల్, ముదిగొండ మండలాల్లో అధికంగా యూరియా సేల్ పాయింట్స్ ఏర్పాటుకు చేశామని, ప్రతి 2000 ఎకరాల సాగు విస్తీరా?నికి ఒక యూరియా సేల్ పాయింట్ ఉండే విధంగా చర్యలు చేపట్టామని, కొణిజెర్ల మండలంలో ఉన్న 7 సేల్ పాయింట్స్ కు అదనంగా మరో 9 సేల్ పాయింట్ లు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. యూరియా కోసం రైతులు ఏ సమయంలో రావాలో వారికి ముందస్తుగానే సమాచారం అందిస్తూ కూపన్లు కూడా జారీ చేస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అవసరమైన మేర యూరియా అందుబాటు లో ఉందని తెలిపారు. రైతులు, అధికారులకు సహకరిస్తూ వారు సూచించిన సమయంలో వచ్చి యూరియా తీసుకుని వెళ్లాలని కలెక్టర్ తెలిపారు. ఒకే రైతు అతని సాగు విస్తీరా?నికి అవసరమైన దానికంటే అధికంగా యూరియా తీసుకుని వెళ్లకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ ఎం. అపూర్వ, ఏ డి ఏ కరుణశ్రీ, మండల వ్యవసాయ అధికారి బాలాజీ, కొనిజర్ల మండల తహసీల్దార్ అరుణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.